అదరహో అనేలా.. బేగంపేట ఎయిర్ షో

-భారీగా తరలివచ్చిన సందర్శకులు -ఆకట్టుకున్న విన్యాసాలు... ట్రాఫిక్ రద్దీతో వాహనదారుల ఇబ్బందులు

బేగంపేట జనవరి30,ప్రభాతవార్త : బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా 2026కు మూడవ రోజు సాధారణ సందర్శకులకు అనుమతించడంతో ప్రాంగణం సందర్శకులతో కిటకిటలాడింది.విమానాశ్రయంలో ఉన్న విమానాలను చూసేందుకు భారీ సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు. భారత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం,మార్కజెఫ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన విన్యాసాలతోనే సందర్శకులు సరిపెట్టుకున్నారు. ఆకాశంలో రయ్ మంటూ దూసుకెళ్తూ పొగలు వదులుతూ గిరికీలు కొడుతూ కిందికి పడిపోవడం,మళ్లీ పైకి లేవడం ఆకాశంలో వివిధ రకాలైన ఆకృతులను సృష్టించడం చూసిన సందర్శకులు కేరింతలు కొట్టారు.

నేడు పారిశుధ్య కార్మికుల పిల్లలకు ఐఐటీ హైదరాబాద్ విజిట్

-ప్రత్యేక చొరవ చూపిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త: కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నగర పారిశుధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది. దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ ద్వారాలు ఈ పిల్లల కోసం తెరవడం ద్వారా, వారికి కేవలం క్యాంపస్ పర్యటన మాత్రమే కాకుండా, ఆశలు, అవకాశాలు, అపారమైన భవిష్యత్తుకు దారి చూపే అనుభవాన్ని జిహెచ్ఎంసీ కల్పిస్తోంది. ఈమేరకు శనివారం నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసీ పరిధిలోని వివిధ సర్కిళ్ల నుంచి ఎంపికైన పారిశుధ్య కార్మికుల పిల్లలు ఈ ప్రత్యేక ఎక్స్‌పోజర్ విజిట్‌లో పాల్గొననున్నారు. ఇది కేవలం ఫీల్డ్ విజిట్ మాత్రమే కాకుండా, నగరాన్ని నిశ్శబ్దంగా నిలబెట్టే కుటుంబాల పిల్లల మనసుల్లో పెద్ద కలలకు బీజం వేసే కార్యక్రమంగా నిలవనుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ తెల్లవారుజామునే లేచి హైదరాబాద్‌ను శుభ్రంగా ఉంచే కుటుంబాలకు ఈపర్యటన ద్వారా ఒక గట్టి సందేశం జిహెచ్ఎంసి పంపనుందని తెలిపారు. పారిశుధ్య కార్మికుల పిల్లల కలలు కూడా ముఖ్యమే,సంకల్పం,సాధన వారి కలలను సాకారం చేసుకోవచ్చు అని చాటిచెప్పే ప్రయత్నం అని పేర్కొన్నారు. ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్య, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని పరిచయం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లోని ఈసెల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగేలా, విలువైన అతిథులుగా భావించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

హైదరాబాద్‌కు పారిశుధ్య కార్మికులే వెన్నెముక అని ఈ కార్యక్రమం ద్వారా వారి పిల్లలకు వారి భవిష్యత్తు కూడా ఎవరి కంటే తక్కువ కాదని చెప్పాలనుకుంటున్నామని ఈ ఎక్స్‌పోజర్ విజిట్ చిన్నదైనప్పటికీ, వారు తమపై నమ్మకం పెంచుకుని, పరిమితులు లేకుండా కలల కనేందుకు దోహదపడే కీలక అడుగుగా ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు.

దేశాభివృద్ధికి ప్రతి విద్యార్థి బాధ్యతగా సేవ చేయాలి : వైస్ ఛాన్సలర్ ప్రొ. బిజె రావు

చార్మినార్,జనవరి 30 ప్రభాతవార్త : దేశాభివృద్ధికి ప్రతీ విద్యార్థి తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని,దేశమే ముందు అనే భావనతో ముందుకు సాగాలని హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ప్రొఫెసర్ బి.జె.రావు అన్నారు.ప్రభుత్వ సిటీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం,ఎన్ఎస్ఎస్ యూనిట్లు సంయుక్తంగా ట్రాన్స్‌ఫర్మేషన్ ఇండియా–సామాజిక సేవలపై అవగాహన,వికసిత భారత్ 2047 సాధనలో ఎన్ఎస్ఎస్‌వ్యూహాత్మక పాత్ర అన్న అంశంపై రెండు పాటు నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బి.జె.రావు మాట్లాడుతూ దేశాభివృద్ధికి విద్య ప్రధాన ఆధారమని,విద్య కేవలం డిగ్రీలు ఇవ్వటానికి పరిమితం కాకూడదని తెలిపారు.విద్యార్థులు ప్రతీ రోజు కనీసం పది నిమిషాలు స్వీయావలోకనం చేసుకోవాలని,విద్యార్థులు తరగతి బోధనపై ఆధార పడకుంగా స్వీయ అభ్యాసం ద్వారా స్వతంత్ర విద్యార్థులుగా మారాలని,నేర్చుకుంటూనే బోధించే స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ సంచాలకులు ఎం.రామకృష్ణ మాట్లాడుతూ యువత,విద్యార్థులతోనే వికసిత్ భారత్ 2047 సాధ్యమని తెలిపారు.ప్రపంచ స్థాయిలో భారత దేశం ఒక ప్రభావవంతమైన దేశంగా ఎదగటంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని, విద్యతో పాటు సామాజిక సేవతో ఎదిగే యువత ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఆయన తెలియజేశారు. సిటీ కళాశాలవిద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పాల్గొంటూ అనేక జాతీయ సమైక్యత శిబిరాలలోపాల్గొన్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్,కన్వీనర్ డాక్టర్.ఎల్ తిరుపతి,డాక్టర్.మల్లిక,వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ దత్ శుక్లా,డా.శాంతి. డా.శ్రీదేవితో పాటు అధ్యాకులు పాల్గొన్నారు.

సిటీ కళాశాలలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బి.జె.రావు

బంగారు నగలు తయారీ దుకాణంలో చోరీ

-రూ.6లక్షలు విలువైన వెండి ఆభరణాలు మాయం

దుకాణ యజమాని నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్ఐ

అల్వాల్, జనవరి 30 ప్రభాతవార్త: బంగారు నగలు తయారు చేసే దుకాణంలో చోరీ జరిగింది. వెండి ఆభరణాలు సుమారు 1.48 కేజీలు అపహరించినట్లు దుకాణ యజమాని పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. ఘటనకు సంబంధించి పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్వాల్ జిఎన్ఆర్ ఆసుత్రికి సమీపంలో మమత సాయి బంగారు ఆభరణాలు తయారు చసే దుకాణాన్ని వరగంటి సురేష్ కుమార్ నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ఉద యం స్థానికులు దుకాణం పెట్టర్ పైకి లేపి ఉండడాన్ని గమనించి సురేష్‌కు సమాచారం అందించారు. బాధితుడు 100 డయల్ చేసి విషయాన్ని తెలిపా డు. అల్వాల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ దేవేందర్ సిబ్బందితో ఘటనా స్థలికి చేరు కుని పరిస్థితిని సమీక్షించారు. దుకాణం షెట్టర్‌ను బలమైన రాడ్‌తో పైకి లేప డంతో పాటుగా అడ్డుగా ఉన్న ప్యానెల్ డోర్ అద్దాలను పగలు కొట్టి దొంగలు లోపలికి ప్రవేశించారు.దుకాణంలో తయారు చేసి సిద్దంగా ఉన్న 43 బాక్సు లులోని వెండి కాళ్ళ మెట్టెలు సుమారు 1.48 కేజీలు అపహరణ కు గురైనట్లు యజమాని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులు దుకాణంలో పెద్ద మొత్తంలో ఉన్నా దొంగలు కొన్నింటిని మాత్రమే ఎత్తుకెళ్ళారు.ఇదిలా ఉండగా పోలీసులు నూతన ఒరవడికి నాంది పలికిన నేపథ్యంలో ఘటనా స్థలంలోనే ఎఫ్ఐఆర్ సూత్రాన్ని ఇక్కడ పాటించడం జరిగింది. బాధితుడి నుంచి ఫిర్యాదు స్వీకరించడం అక్కడిక్కడే ఎఫ్ఐఆర్ కాపీ తయారు చేసి బాధితుడికి అందించారు.

కుటుంబ కలహాలతో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 30 ప్రభాతవార్త : కుటుంబ కలహాలు వల్ల ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. వంశీ యాదవ్ (38) సాఫ్ట్‌వేర్ ఇంజనీరు.భార్య శ్రావ్య,తొమ్మిది సంవత్సరాలు,ఏడు సంవత్సరాలు వయస్సు గల ఇద్దరు ఆడ పిల్లలతో కలిసి వంశీ యాదవ్ దుర్గాహిల్స్‌లో నివాసం ఉంటున్నారు.భార్య శ్రావ్య ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్నారు.సాఫ్ట్ వేర్ ఇంజనీరు వంశీ యాదవ్ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంట్లోని ఫ్యాన్‌కు దుప్పటితో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.కాగా కుటుంబ కలహాల కారణంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీరు వంశీ యాదవ్ ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు భావిస్తున్నారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి ఎస్ఐ పైడి నాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

మేడిపల్లి, జనవరి 30 ప్రభాతవార్త : బోడుప్పల్ సర్కిల్లో సంక్రాంతి సెలవుల సందర్భంగా పండుగకు ఊరికి వెళ్లిన సమయం లో ఈ నెల 15న వరుసగా ఇండ్లలో చోరీలు చేసి పరారైన అంతరాష్ట్ర నిందితులను మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.ఈ సందర్భంగా శుక్రవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సురేష్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఢిల్లీకి చెందిన మహాదేవ్ ఝా (ఏ 1), పవన్ గుప్తా (ఏ 2), కాన్పూర్ కు చెందిన మంగళ్ సింగ్ (ఏ 3) లు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9 ఇళ్లలో చోరీలకు పాల్పడి 250 గ్రాముల బంగారం, 6 కిలోల వెండి, రూ.2 లక్షల నగదును దోచుకొని పరారైనట్లు తెలిపారు.ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా వరుస నేరాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరితో పాటు దొంగ సొత్తు కొనుగోలు చేసిన బీహార్ కు చెందిన సీరామ్ సవ్ బీరేంద్ర (ఏ 4) ను కూడా ట్రాన్సిట్ వారెంట్పై మేడిపల్లి తీసుకువచ్చి ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించారు.మరో ఇద్దరు నిందితులను బీహార్ నుంచి మేడిపల్లికి తీసుకువస్తున్నట్లు డీసీపీ తెలిపారు.నిందితులు గతంలో నల్గొండ, వరంగల్, జనగాం పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా పలు చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. వారి నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.2,04,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ సిబ్బందిని డీసీపీ సురేష్ కుమార్ అభినందించి రివార్డులు అందించారు.రిమాండ్ అనంతరం కేసుపై మరింత లోతుగా దర్యాప్తు చేపడతామని తెలిపారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ సురేష్ కుమార్

గాంధీ పేరు తొలగింపునకు నిరసనగా కాంగ్రెస్ కాగడాల ర్యాలీ

సికింద్రాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గంలో నామలగుండు నుంచి సీతాఫలమండి మీదుగా చిలకలగూడ గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సచిన్, డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి అదం సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సచిన్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం దేశ చరిత్రను, విలువలను అవమానించడమే అని విమర్శించారు. గాంధీజీ పేరు తీసేస్తే పేదల జీవితం మారిపోతుందా అని ప్రశ్నించారు.

హైదరాబాద్ వార్త

నేడు జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్

-ఉదయం 10.30 గంటలకు ప్రారంభం
-11,460కోట్ల బడ్జెట్‌పై చర్చ..అనంతరం ఆమోదం
-డీలిమిటేషన్, కార్పొరేటర్ల బడ్జెట్‌పైనా చర్చించే అవకాశం

హైదరాబాద్,జనవరి 30,ప్రభాతవార్త: నేడు జిహెచ్ఎంసీ కౌన్సిల్ చివరి సమావేశం జరగనుంది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అధ్యక్షన జరిగే ఈసమావేశంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు హాజరుకానున్నారు. ఫిబ్రవరి10తో ప్రస్తుత కౌన్సిల్ గడువు ముగియనున్న నేపథ్యంలో ఇదే చివరి సమావేశం కానున్నది. ఇందులో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదించిన రూ.11,460 కోట్ల బడ్జెట్ పై చర్చించి ఆమోదం తెలపన్నారు.దీంతో కౌన్సిల్ ఆరోసారి బడ్జెట్ కి ఆమోదం తెలిపినట్టవుతుంది. వాస్తవానికి ఐదేండ్ల పాటు ఉండే కాలపరిమితిలో ఐదు సార్లు మాత్రమే బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అవకాశం ఉంటుంది. కానీ, ఈ కౌన్సిల్ కి పలు కారణాల వల్ల ఆరోసారి కూడా అవకాశం వచ్చింది. దేశంలోనే అతి పెద్ద నగరంగా రూపాంతరం చెందిన గ్రేటర్ కోర్ అర్బన్ రీజియన్ ఏరియాకు జీహెచ్ఎంసీ రానున్న కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27) కు సుమారు రూ.11460 కోట్లతో మెగా బడ్జెట్ ను సిద్ధం చేసింది.. వర్తమాన ఆర్థిక సంవత్సరం (2025-26)నకు సంబంధించి రూపొందించిన రూ. 11 వేల 10 కోట్ల బడ్జెట్‌తో పోల్చితే కొత్త వార్షిక బడ్జెట్ రూ 450 కోట్లు పెంచి రూపకల్పన చేశారు. ఇటీవలే జీహెచ్ఎంసీలో విలీనమైన 27 పట్టణ స్థానిక సంస్థల ఆసరాలు, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకుని ఈ బడ్జెట్ ముసాయిదాను రూపొందించినట్లు సమాచారం. విలీన పట్టణ స్థానిక సంస్థల ఆదాయం, పెరగనున్న ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్, ట్రేడ్ లైసెన్స్ ఛార్జీలతో పాటు ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన భవన నిర్మాణ అనుమతుల నుంచి ఆశించిన స్థాయిలో ఆదాయం సమకూరుతున్నందున ఈ సారి రెవెన్యూ ఆదాయాన్ని రూ. 6441 కోట్లుగా పొందుపరిచారు. దీనికి తగినట్టుగానే రెవెన్యూ వ్యయాన్ని కూడా రూ. 4 వేల 57 కోట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూ మిగులు, రూ. 2,384 కోట్లు, పెట్టుబడుల వ్యయం, రూ. 7,403 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు.

సెల్లార్లలో గోదాంలు..రసాయనాల నిల్వలు

- ఫైర్ సేఫ్టీపై రెండో రోజూ హైడ్రా తనిఖీలు - వివిధ ప్రాంతాల్లో 6 షాపులు సీజ్

హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త: అగ్ని ప్రమాదాల నేపథ్యంలో ఫైర్ సేఫ్టీపై రెండో రోజూ శుక్రవారం కూడా తనిఖీలు కొనసాగాయి. జిహెచ్ఎంసి, హైడ్రా, ఫైర్, విద్యుత్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఫైర్ నిబంధనలను పట్టించుకోకుండా షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకున్నారు. సెల్లార్లను గోదాములుగా మార్చడాన్ని అధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు. కెమికల్, పెయింట్ డబ్బాలు నిలువ ఉంచడం, ఫర్నిచర్ తయారీ సామగ్రితో పరిసరాలు నిండి ఉండడాన్ని అధికారులు గమనించారు. భవన అనుమతులు, ఫైర్ ధ్రువీకరణ పత్రాలు (ఫైర్ ఎన్‌వోసీలు) లేకపోవడాన్ని పలు భవనాల్లో గుర్తించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మానవ ప్రమేయం లేకుండా.. ఆటోమేటిక్‌గా పని చేసే వాటర్ స్ప్రింక్లర్లు, స్మోక్ డిటెక్టర్లు లేకపోవడం.. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కానరాని పరిస్థితుల నేపథ్యంలో నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 6 షాపులను అధికారులు సీజ్ చేశారు. షాపులుంటున్న భవనాలను గోదాములుగా మార్చరాదని చెబుతూ వస్తోంది. గోదాములు వేరే చోట పెట్టుకుని.. షాపుల్లో ఫర్నిచర్ ప్రదర్శన, అమ్మకాలు మాత్రమే ఉండేలా చూడాలని హైడ్రా చెబుతూ వస్తోంది.

6 ఫర్నీచర్ షాపులను సీజ్...

గచ్చిబౌలిలోని లుకింగ్ గుడ్ ఫర్నీచర్ షాప్ బిల్డింగ్ ను అధికారులు సీజ్ చేసిన అధికారులు. సెల్లార్లల్లో అగ్నిప్రమాదానికి ఆస్కారం ఉండే నిలువలు ఉంచినట్టు నిర్ధారించారు. పెయింట్ డబ్బులు, పరుపులు, బ్యాటరీలు, పెద్ద మొత్తంలో నిలువ ఉంచినట్టు గుర్తించారు. అనుమతి లేని భవనం తోడు ఫైర్ అనుమతులు కూడా లేని పరిస్థితి. సెల్లార్ల ర్యాంపులు మూసేసి స్టాక్‌తో నింపినట్టు గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఇదే పరిస్థితి కొంపల్లి క్రాస్ రోడ్స్ లోని అను ఫర్నిచర్ షోరూంలో కూడా నెలకొంది. కూకట్‌పల్లితో పాటు అత్తాపూర్‌లోని పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేలో ఉన్న రోయల్ ఓక్ ఫర్నీచర్ షాపులు కూడా నిలువలు ప్రమాదకరంగా సెల్లార్లలో నింపేయడంతో అధికారులు సీజ్ చేశారు. ఉప్పల్ నాగోల్‌లోని బాంటియా ఫర్నీచర్ షోరూం, నాచారంలోని అను ఫర్నీచర్ షోరూంను సీజ్ చేసి బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ షాపుల పరిసరాలు ఫైర్ సేఫ్టీ లేని ప్రాంతంగా పేర్కొంటూ బోర్డులు పెట్టారు.

కుష్టి వ్యాధి నిర్మూలనకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి

-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి, వైద్యాధికారి డాక్టర్ వెంకటి తదితరులు

హైదరాబాద్,జనవరి 30,ప్రభాతవార్త: కుష్టి వ్యాధి నిర్మూలనకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.సోమవారం గాంధీ వర్ధంతి సందర్భంగా లంగర్ హౌస్ బాపుఘాట్ లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కుష్టు వ్యాధి నిర్మూలన పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా దానిమీద నొప్పి కలిగించి నప్పుడు తెలియకపోతే వారిని సమీప ఆసుపత్రికి వెళ్ళి డాక్టర్‌ను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకోని తగిన చికిత్స తీసుకోవాలన్నారు. కుష్ఠువ్యాధి గ్రస్తులను మరియు కుష్ఠు వ్యాధి కారణంగా అంగవైకల్యం ఏర్పడిన వారిపట్ల శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి చికిత్స తీసుకోవాలని తెలిపారు. కుష్ఠు వ్యాధి గ్రస్తులను స్వంత కుటుంబ సభ్యులుగా భావించి ఎటువంటి వివక్షత చూపకుండా ఉండాలని సూచించారు. కుష్ఠువ్యాధి ఒక బ్యాక్టీరియా ద్వారా వచ్చే వ్యాధి అని, ఎండీటీ చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధి పూర్తిగా నయమవుతుందని, సత్వర చికిత్స ద్వారా కుష్టువ్యాధి మూలంగా వచ్చే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని అన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా భవిష్యత్తులో కుష్టువ్యాధి రహిత భారతదేశ నిర్మాణములో అందరం కలిసి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి, ఆర్డీవో రామకృష్ణ, అదనపు జిల్లా వైద్యాధికారులు, డాక్టర్ సరస్వతి, డాక్టర్ మురళీధర్ రావు వైద్య సిబ్బంది వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

బోరబండలో బస్తీ దవఖానా పరిశీలన..

బస్తీ దవాఖానాలలో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి వైద్యాధికాలను ఆదేశించారు. శుక్రవారం బోరబండ వినాయక నగర్‌బస్తీ దవాఖాన ను ఆమె పరిశీలించి ఓపి, మెడికల్ స్టాఫ్ వివరాలు, మందుల నిల్వలు అలాగే ప్రభుత్వం ద్వారా అందించే 57 రకాల ల్యాబ్ టెస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆ దిశగా బస్తీ దవాఖానలో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. ఇంచార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 169 బస్తీ దవఖానాలలో ఈ నెల 29, 30 తేదీలలో జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించి ఆసుపత్రిలో సౌకర్యాలపై నివేదికలు అందించాలని ఆదేశించడంతో జిల్లా అధికారులు ఇప్పటివరకు 145 పైగా ఆసుపత్రులు పరిశీలించి నివేదికలు అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం దవాఖానలో పేషెంట్లతో మాట్లాడుతూ బిపి, షుగర్ తదితర చికిత్సలకు మందులు అందుతు న్నాయా లేదా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.

నిమ్స్‌ను సందర్శించిన యూటీఎస్‌డబ్ల్యు పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ బొల్లినేని

జూబ్లీహిల్స్, జనవరి 30, ప్రభాతవార్తః అమెరికా డల్లాస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ సౌత్‌వెస్టర్న్ మెడికల్ సెంటర్‌కు చెందిన ప్రముఖ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డా. శ్రీనివాస్ బొల్లినేని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్)ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఊపిరితిత్తుల మార్పిడి(లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్) రోగుల శస్త్రచికిత్సకు ముందు, అనంతర నిర్వహణపై నిపుణులకు పలు సూచనలు చేశారు. శస్త్రచికిత్సకు ముందు చేపట్టాల్సిన సమగ్ర పరీక్షలు, శస్త్రచికిత్స అనంతరం సంరక్షణ, దీర్ఘకాలిక ఆరోగ్య ఫలితాల సాధనలో సమగ్ర వైద్య నిర్వహణ ప్రాముఖ్యతను వివరించారు.నిమ్స్‌లోని కార్డియోవాస్క్యులర్, థొరాసిక్ సర్జరీ(సీవీటీఎస్) విభాగాధిపతి డా. అమరేశ్వర్ రావ్, డా. గోపాల్‌తో పాటు పల్మనాలజీ విభాగం, ఫిజియోథెరపీ బృందంలోని వైద్యులు డా. రాకేష్, డా. సునీల్‌తో డా. బొల్లినేని అకాడెమిక్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో బహుశాఖల సమన్వయ విధానం(మల్టీడిసిప్లినరీ అప్రోచ్) కీలకమని వారు పేర్కొన్నారు.ప్రత్యేకంగా ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ముందు శరీర సిద్ధత (ప్రిహాబిలిటేషన్), శస్త్రచికిత్స అనంతరం త్వరిత మొబిలైజేషన్, అలాగే ఊపిరితిత్తుల పునరావాసంలో ఫిజియోథెరపీ కీలక పాత్రను ప్రముకంగా చర్చించారు.

నిమ్స్, యూటీఎస్‌డబ్ల్యు మెడికల్ సెంటర్ మధ్య కొనసాగుతున్న అకాడెమిక్, క్లీనికల్ సహకారం మరింత బలోపేతమైందని, ఆధునిక, రోగి కేంద్రిత, సాక్ష్యాధారిత లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్స అందించడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు.

టిటిడి బోర్డు మెంబర్ లక్ష్మిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

టీటీడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు మోహన్, సుందర్ రాజన్, సురేశ్ జైన్ తదితరులు

అడ్డగుట్ట,జనవరి 30 ప్రభాతవార్త: తిరుమల తిరుమతి దేవస్థానం లో (టీటీడి) భక్తులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు స్వామి వారిని దర్శించుకునేందుకు వినూత్న మార్పులు తెచ్చినందుకు కేంద్ర మాజీ మంత్రి,టీటీడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మిని శుక్రవారం మహేంద్రహిల్స్‌లోని ఆమె నివాసంలో సికింద్రాబాద్ ఎలక్ట్రిక్ ట్రేడ్ అసోసియేషన్, జైన్ సమాజం అధ్యక్షులు సురేశ్ కుమార్ జైన్, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎం.మోహన్, ఆర్.సుందర్ రాజన్ లు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్ యాదవ్ పాల్గొన్నారు.

పాపిరెడ్డి నగర్ చిన్న మేడారంలో బిఆర్ఎస్ నేతలు

కూకట్‌పల్లి, జనవరి 30, ప్రభాతవార్త

వెంకటేశ్వర నగర్ డివిజన్లో గల రంగారెడ్డి నగర్ కమాన్ దగ్గర కొలువైన చిన్న మేడారం జాతరను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సందర్శించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు సమ్మక్క సారక్కలను పగిడిద్దరాజులను దర్శించుకొని ముక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సమ్మక్క సారక్కలను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పెద్ద భాస్కర్ ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

భవన్స్ విద్యాశ్రమంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

త్యాగరాజ ఆరాధోనత్సవాల్లో విద్యార్థుల ప్రదర్శన

జూబ్లీహిల్స్, జనవరి 30, ప్రభాతవార్తః

జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్ (విద్యాశ్రమం)లో సద్గురు త్యాగరాజ స్వామి 178వ ఆరాధనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు, లిటిల్ మ్యూజీషియన్స్ అకాడమీ వ్యవస్థాపకులు డా. రామాచారి కోమండూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వేదికపైకి ప్రవేశించి ముచికుంద వరద త్యాగరాజ నా పాల శ్రీరామ, రామ కోదండ రామ, రామించువారెవరురా వంటి త్యాగరాజ కీర్తనలను సమూహంగా ఆలపించారు. అనంతరం విద్యార్థులు భక్తి, సంగీత ప్రతిభను ప్రతిబింబించేలా మేళుకోవయ్యా, క్షీరసాగర విహార, సీత కళ్యాణ విభోగమే, నగుమోము గళవాని, జోజో రామ వంటి కీర్తనలను హృద్యంగా ఆలపించారు. ప్రాథమిక తరగతి విద్యార్థులు పరిపాలయ పరిపాలయ రఘునాథ వంటి కీర్తనలతో అందరినీ ఆకట్టుకున్నారు. డా. రామాచారి కోమండూరి మాట్లాడుతూ, చిన్నారుల్లోని సంగీత ప్రతిభను ప్రశంసిస్తూ పంచరత్న కృతులను సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. సంగీతాభిమానులు ఈ సంప్రదాయంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల నుంచి విశేష ప్రశంసలు లభించాయి. భక్తి, సంస్కృతి, కళల సమన్వయానికి ఈ వేడుక నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

సమర్ధ వృత్తి నిర్వహణలో కృత్రిమ మేధస్సు భాగం

కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకర్‌రెడ్డి తదితరులు.

జూబ్లీహిల్స్, జనవరి 30, ప్రభాతవార్తః

సమర్ధ పాత్రికేయ, ప్రజాసంబంధాల వృత్తి నిర్వహణలో కృత్రిమ మేధస్సు భాగమైందని పిఆర్ సూత్ర వ్యవస్థాపకులు టి. శ్రీకర్ రెడ్డి అన్నారు. సాంకేతికతను సమర్ధవంతంగా నిర్దారించుకోవాలని సూచించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగ అధ్వర్యంలో "ప్రజా సంబంధాలు కృత్రిమ మేధస్సు" అనే అంశంపై వెబినార్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంబంధాలలో ముఖ్యంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సామాజిక వేదికలతో సహా వివిధ మీడియా సంస్థలకు పత్రికా ప్రకటనలను రూపొందించడంలో కృత్రిమ మేధస్సు ప్రయోజనాలను వెల్లడించారు. పీఆర్ నిపుణులు కంటెంట్‌ను సమర్థవంతంగా రూపొందించడానికి, పాఠకులను ఆకట్టుకోవడానికి కృత్రిమ మేధస్సు సులభతరం చేసిందన్నారు. ఏఐ సామర్థ్యాలు ఉన్నప్పటికీ నమ్మకం, విశ్వసనీయతను పీఆర్ నిపుణులు విస్మరించవద్దని సూచించారు. వేగంగా మారుతున్న మీడియా ల్యాండ్‌స్కేప్‌కు అనుగుణంగా పీఆర్ నైపుణ్యతను పెంచుకోవాలి సూచించారు. సామాజిక శాస్త్రాల డీన్ ఆచార్య పల్లవి కబ్డే మాట్లాడుతూ కృత్రిమ మేధ అనేక సాంకేతిక పురోగతులు చూపాయన్నారు. కార్యక్రమంలో వెబినార్ కన్వీనర్, సహాయ ఆచార్యులు, డాక్టర్ సునీల్‌కుమార్ పోతన , సహ కన్వీనర్ డాక్టర్ యాదగిరి కంభంపాటి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ బోయిన్‌పల్లి నాగిరెడ్డి కాలనీలలో కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న దృశ్యం



శివాజీ నగర్ కాలనీ అధ్యక్షులు ఆర్. రవికుమార్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



బోయిన్‌పల్లిలో మహాత్మగాంధీకి నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు



అంబర్‌పేటలోని గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ హాస్పిటల్ ఎదురుగా గాంధీ విగ్రహానికి మాజీ ఎంపీ హనుమంతరావు గారు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ లక్ష్మణ్ యాదవ్ దిండి రాంబాబు శంబూల శ్రీకాంత్ గౌడ్ తదితరులు

టీడీపీ జిల్లా కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కమిటీ నేతలు



గాంధీ వర్ధంతి సందర్భంగా మౌనం పాటిస్తున్న తెలంగాణ న్యాయవాదులు

మహాత్మాగాంధీకి నివాళ్లులర్పిస్తున్న బిజెపి నాయకులు గోపాల్‌జీ

నాంపల్లిలోని తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా భవన్‌లో జాతిపితకు నివాళ్లులర్పిస్తున్న టి.ఎన్.జి.ఓ రాష్ట్ర,జిల్లా ప్రతినిధులు

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గొలిపురా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు నాగ నాగేష్, సల్లా రాజ్ కుమార్, బి.వై.శ్రీకాంత్, కె.జోగేందర్ సింగ్ తదితరులు.

చాంద్రాయణగుట్టలోని గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న మజ్లిస్ పార్టీ సీనియర్ నేత కె.నాగరాజు, కేశవగిరి నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పాల్వాయి సాయికిరణ్ తదితరులు.

వర్సత్‌నగర్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్, బస్తీ అధ్యక్షులు జాహేద్ షరీఫ్.

జాతిపితకు నివాళులు

సిఎస్ఆర్ ఫండ్స్‌తో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధునీకరణ : ఎంపి ఈటల రాజేందర్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 30, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా సేల్స్‌ఫోర్స్ సంస్థ వారి సౌజన్యంతో ప్రభాకర్ రెడ్డి నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తిగా మరమ్మత్తులు చేసి ఆధునీకరించిన అనంతరం పాఠశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా బూరుగుపల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందినప్పుడే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని ఈ తరహా సి ఎస్ ఆర్ కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు బలమైన

వడ్డేపల్లితో కలిసి పాఠశాలను ప్రారంభిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్

పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సేల్స్‌ఫోర్స్ సంస్థ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వడం ప్రశంసనీయమని అన్నారు. పేద,మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక సౌకర్యాలు కల్పించడమే నిజమైన సామాజిక సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా "ఆల్ఇండియా బంజారా సేవాసంఘం" అవిర్భావ వేడుకలు

హైదరాబాద్,జనవరి 30,ప్రభాతవార్త:

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం 74వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మింట్ కాంపౌండ్‌లోని గిరిజన విద్యుత్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్,రిటైర్డ్ ఐపిఎస్ కే.జగన్నాధ రావు రిటైర్డ్ ఐపిఎస్, రవీంద్ర నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి సంఘం ఆవిర్భావం 1953 నుంచి ఇప్పటివరకు బంజారా సమాజ అభ్యున్నతికి చేసిన పోరాటాలు, సేవలను వక్తలు గుర్తుచేశారు. అలాగే బంజారా సమాజ హక్కులు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో 12 మున్సిపాలిటీలలో చైర్మన్‌లు కావలసిన దాన్ని 2011 జనాభా ఆధారం చేసుకుని ఐదుకి తగ్గించి బంజారాలను రాజకీయంగా తొక్కి పెట్టడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. గిరిజన జాతిని పరిపాలనలో భాగ్యస్వామ్యం లేకుండా చేసేందుకు పాలకులు రాజకీయంగా అనుగ

జెండాఆవిష్కరణలో పాల్గొన్న మోహన్‌సింగ్, అమర్‌సింగ్, జగన్నాథరావు,రవీంద్రనాయక్, ధనుంజయ్‌నాయక్ తదితరులు

దొక్కుతున్నారనివిమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు జరగకుండా చూడవలసిన బాధ్యత పాలకులపై ఉందని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుమన్ రాథోడ్, లక్ష్మణ్ నాయక్, కిషన్ నాయక్, శివాజీ నాయక్, నారాయణ నాయక్ గారుప్రధాన కార్యదర్శి, బస్కినాయక్ భానోత్, సీతారాం నాయక్, విష్ణునాయక్,రవీంద్ర నాయక్, అశోక్ రాథోడ్,కునాల్ రాథోడ్, హరి సింగ్ యాదవ్,భీముడు నాయక్ ,మాలు నాయక్ రాష్ట్ర నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రాలను ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలి

-మంత్రిని కలిసిన ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య

చిక్కడపల్లి జనవరి 30 (ప్రభాతవార్త) : భవిష్యత్తులో ఆరోగ్య మిత్రాలను ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ కు ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు శుక్రవారం మంత్రిని ఆసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పెండింగ్ లో ఉన్న సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఖాళీలన్నిటిని భర్తీ చేయాలని, విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్య మిత్రలకు 50 లక్షల ఎక్స్రేషియా కల్పించాలని కోరారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టులో రాజీవ్ ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రాలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు మంత్రితో జరిపిన చర్చల సందర్భంగా మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఆరోగ్యమిత్రాలకు డి ఈ ఓ పోస్ట్ కు క్యాడర్ .స్ట్రెంత్ కల్పిస్తూ ఆర్థిక శాఖలో అప్రూవల్ చేయించడం,

మంత్రి దామోదర రాజనరసింహా ను కలిసి వినతిపత్రాన్ని సమర్పిస్తున్న ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య తదితరులు

అలాగే ఎనిమిది గంటల పని విధానం, ఆరోగ్య మిత్రలకు సాధారణ సెలవులు కూడా మంజూరు చేయడానికి కృషి చేసిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు సుమన్, రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రత్నం, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు పాల్గొనడం జరిగింది.

నృత్య సంగీత కార్యక్రమాలు

నిర్మల ప్రభాకర్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకల సందర్భంగా సంగీత కార్యక్రమాలు నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి జనవరి 30 (ప్రభాతవార్త) : కనకదుర్గ నృత్య విభావరీ డైరెక్టర్ నిర్మల ప్రభాకర్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నటరాజ స్వామికి, సరస్వతి దేవికి, లక్ష్మీ దేవికి శాస్త్రోక్తంగా, వారి శిష్యులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసారు. గణపతి ప్రార్థన, సరస్వతి ప్రార్థన, కృష్ణాష్టకం, వర్ణం, స్వరజతి, తిల్లానా లు లయ బద్ధంగా ప్రదర్శించారు. ఇందులో హారిక సం హిత, సహస్ర, పూర్వ, ధీశ సర్వ, జుతార్షి శ్రావణి, ఆద్యారెడ్డి, రియా, భూరిక్ష, కనిష్క, చిన్ని, దీక్ష, కౌశిక్, త్రిశ, రితిక, ధనవిన, నక్షత్ర పాల్గొన్నారు. గాత్ర సహకారం వెంపటి శ్రీవల్లి శర్మ అందించగా శ్రీధరాచార్య మృదంగం పై వాద్య సహకారాన్ని అందించారు.

ప్రభుత్వం ప్రకటించిన రూ. 2 కోట్ల కార్పొరేటర్ బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలి

కవాడిగుడా సర్కిల్15 (సర్కిల్40) డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ఆర్. పుష్పలత ను కలిసిన గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి జనవరి 30 (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 కోట్ల కార్పొరేటర్ బడ్జెట్‌ను వెంటనే విడుదల చేసి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కవాడిగుడా సర్కిల్15 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ఆర్. పుష్పలత ను కలిసి డివిజన్ అభివృద్ధిపై కీలక చర్చలు జరిపారు. కేటాయించిన నిధులతో పనుల కోసం తక్షణమే టెండర్లు పిలిచి, ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని కోరగా నిధుల మంజూరు పనుల వేగవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్ ఇంట్లో నిందితులను పట్టించిన 'పులిగోరు గొలుసు'

- ఆభరణాలు, నగదు స్వాధీనం

జూబ్లీహిల్స్, జనవరి 30, ప్రభాతవార్తః

జూబ్లీహిల్స్‌లో బ్యాంకు మేనేజర్ ఇంట్లో చోరీ కేసులో ఒక పులిగోరు గొలుసు ఇద్దరు నిందితులను పట్టిచింది. ఇంట్లో చోరీ చేసిన పనిమనిషి సహజీవనం చేస్తున్న వ్యక్తికి పులిగోరు చేయించి తన సామాజిక మాధ్యమ ఖాతాలో ఫొటోలు పెట్టింది.. కేసు దర్యాప్తు చేస్తున్న బృందం ఈ విషయాన్ని గుర్తించి నిందితులను అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 2లో నివసించే బ్యాంకు మేనేజర్ ఎస్ఎల్ఎస్ మహిత ఇంట్లోని వార్డ్‌రోబ్‌లో పెట్టిన దాదాపు 430 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమయ్యాయి. జనవరి 10న సొంతూరికి వెళ్లి జనవరి 17న తిరిగి వచ్చిన ఆమె ఇంట్లో గమనించగా ఆభరణాలు కనిపించలేదు. దీంతో దాదాపు రూ. 8.6 లక్షల విలువైన ఆభరణాలు చోరికి గురైనట్లు ఆమె జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో పనిచేసే సహాయకురాలిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన జూబ్లీహిల్స్ డిఐ సత్యనారాయణ, డిఎస్సై సతీష్‌లు పనిమనిషి దుర్గాభవానీపై దృష్టి పెట్టారు. తొలుత విచారించగా ఆమె తనకు సంబంధం లేదని పోలీసులకు తేల్చిచ్పింది. కాగా ఆమె వ్యవహారశైలిపై దృష్టి పెట్టిన పోలీసులు ఆమె తన సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ఫొటోలను గుర్తించారు. అందులో ఆమెతోపాటు ఉన్న వ్యక్తి ఒకరు పులిగోరుతో ఉన్న బంగారు గొలుసుతో కనిపించారు. పాత ఫొటోలను గమనించగా అతని మెడలో ఎలాంటి గొలుసు కనిపించకపోవడం, చోరీ తేది తరువాత అతని మెడలో గొలుసు ప్రత్యక్షమవ్వడంతో పోలీసులు అనుమానించారు. దుర్గాభవానీని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. కాగా బ్యాంకు మేనేజర్ ఇంట్లో చోరికి పాల్పడింది తానేనని అంగీకరించింది. ఆభరణాలను చోరి చేసి అందులో ఒక హారాన్ని కరిగింది ఉంగరాలు, పులిగోరు గొలుసును లలితా జువెలర్స్‌లో కొనుగోలు చేయడంతోపాటు మరికొన్ని ఆభరణాలను తాకట్టు పెట్టి రూ. 10 లక్షల నగదుగా మార్చుకున్నారు. భర్త చనిపోయిన ఆమె కొద్ది కాలంగా జట్టిన పాపారావు అనే దగ్గరి బంధవు(వరుసకు మరిది)తో సహజీవనం చేస్తున్నట్లు అంగీకరించింది. అతనికి బంగారు పులిగోరు గొలుసు, రూ. 5లక్షల నగదును అందించారు. ఆమె వద్ద రూ. 5లక్షలను పెట్టుకున్నట్లు పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి ఆభరణాలను, నగదును స్వాధీనం చేసుకున్నారు. కాగా కేసులో నిందితులను అరెస్ట్ చేసిన డిఐ, డిఎస్సైతోపాటు క్రైం సిబ్బందిని ఏసీపీ వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి అభినందించారు.

కెసిఆర్‌కు సిట్‌నోటీలు జారీ చేయడం సరైంది కాదు : లింగాని ప్రసన్న

ఆడ్డగుట్టలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

అడ్డగుట్ట,జనవరి 30 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సిట్ నోటీస్‌లు ఇచ్చినందుకు నిరసనగా గురువారం రాత్రి అడ్డగుట్ట చౌరస్తాలో కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ నేతృత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేసిఆర్‌కు జారీ చేసిన నోటీసులపై తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, లింగాని శ్రీనివాస్, వసంత, శ్రీనివాస్ గౌడ్, మహ్మద్, మల్లేశ్, శివశంకర్, రామప్ప, దేవయ్య, రవి, గోపి, రామస్వామి, అమర్, మహేందర్ పాల్గొన్నారు.

కేశవగిరిపై ఆలయాల అభివృద్ధి కోసం మంత్రి పొన్నంకు వినతి

జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి అభివృద్ధి పనులకై విన్నవిస్తున్న మజ్లిస్ నేత కె.నాగరాజు

చాంద్రాయణగుట్ట, జనవరి 30, ప్రభాతవార్త : పాతబస్తీలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన కేశవగిరిపై వెలసిన స్వయంభుః శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం, శ్రీ శివాలయంల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మజ్లిస్ పార్టీ సీనియర్ నేత కె.నాగరాజు శుక్రవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. మంత్రికి ఆలయాల చరిత్రను, అక్కడి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రార్థనా మందిరం, ఆలయం బయట రోడ్డు, గ్రానైట్, టైల్స్ నిర్మాణం, మెట్ల మార్గానికి మరమ్మతులు, ఆలయాల నీటి అవసరాల కోసం బోరింగ్ తదితరాలను మంజూరు చేయాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాగరాజు పేర్కొన్నారు.

హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శ్రీకారం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న నగేష్, శ్యామ్‌రావు ముదిరాజ్‌లు

చాంద్రాయణగుట్ట, జనవరి 30, ప్రభాతవార్త : చాంద్రాయణగుట్ట నల్లవాగు హిందూ స్మశాన వాటికలో పలు అభివృద్ధి పనులను చాంద్రాయణగుట్ట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోయ నగేష్, సీనియర్ నేత కాశమోని శ్యామ్‌రావు ముదిరాజ్‌లు కలిసి శుక్రవారం ప్రారంభించారు. ప్రహరీపై, బావిపై ఇనుప జాలి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతి జరుగుతుందన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేసిన జీహెచ్ఎంసి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి సంఘం అధ్యక్షులు సాయినాథ్, ప్రధాన కార్యదర్శి వీరేందర్, జయలక్ష్మి, అమర్ కుమార్, సత్యమ్మ, ప్రదీప్ కుమార్, సురేందర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఎల్లయ్య పాఠశాలలో నాలెడ్జి కార్నివాల్

కొత్త ఎల్లయ్య మెమోరియల్ స్కూల్లో నాలెడ్జి కార్నివాల్.

బేగంపేట జనవరి 30,ప్రభాతవార్త

రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని మంజూ థియేటర్ సమీపంలోని కొత్త ఎల్లయ్య మెమోరియల్ పాఠశాలలో ఈ నెల 31 ,ఫిబ్రవరి 1వ తేదీల్లో నాలెడ్జి కార్నివాల్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ తెలిపారు.శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు.గణితం,విజ్ఞాన శాస్త్రం,సామాజిక శాస్త్రాలకు సంబంధించి పాఠ్యపుస్తకాల్లోని అశాలను పిల్లలు స్వహస్తాలతో తయారు చేసిన ప్రాజెక్టులను ఇందులో ప్రదర్శిస్తారని తెలిపారు. చదువుతో పాటు పాఠ్యాంశాన్ని విధ్యార్థులు వారి చేతులతో చేసి అర్థం చేసుకోవడం ద్వారా వారిలో దానిపై మరింత అవగాహన కల్గుతుందన్నారు.మర

శివాలయనగర్‌లో దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

పేట్ బషీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త

సూరారం డివిజన్ శివాలయ నగర్‌లోని బంజారా అసోసియేషన్ దుర్గాదేవి ఆలయంలో 19వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండకల్లా శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి, మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్ మహారాజ్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని వారు ఆకాంక్షి ంచారు.

ఎల్లమ్మ వారి కళ్యాణ మహోత్సవానికి శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం

శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నిజాంపేట్, జనవరి 30, ప్రభాతవార్త

ఆదివారం జరగనున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున సమేత శ్రీ రేణుక ఎల్లమ్మ వారి కళ్యాణ మహోత్సవానికి శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల సత్తిరెడ్డి పాల్గొన్నారు.

శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్న శ్రీనివాస్ గౌడ్

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెడ్ కార్పోరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్

జీడిమెట్ల, జనవరి 30, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో వెలిసిన ప్రఖ్యాత గాంచిన శ్రీ చిత్తరమ్మ తల్లిని కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారులు శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల చింతలని తీర్చే ఆ తల్లి శ్రీ చిత్తరమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్ మంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు స్థానిక డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి : కిషోర్ రెడ్డి

విద్యార్థులతో మాట్లాడుతున్న కిషోర్ రెడ్డి

జీడిమెట్ల, జనవరి 30, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294వ డివిజన్ బహదూర్‌పల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా బికేఆర్ ట్రస్ట్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ప్రధాన సమస్యలను ప్రధానోపాధ్యాయులు కిషోర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పాఠశాల గ్రౌండ్ పూర్తిగా గుంతల మయమై మురికి నీరు నిలిచి ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలియజేశారు. దీనిపై వెంటనే స్పందించిన బొంగునూరి కిషోర్ రెడ్డి 40 ట్రిప్పుల మొరం మట్టిని పంపించి, ఉదయాన్నే స్కూల్ గ్రౌండ్‌కు చేరుకొని జేసీబీ దోజర్లతో లెవెల్ చేయించి విద్యార్థులకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్నా తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, టాయిలెట్లు, అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తానని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ సాదు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, పిట్ల శ్రీనివాస్, ప్రవీణ్ ముదిరాజ్, వేణు కుమార్, రచ్చ నాయక్, శ్రీనివాస్ చారి, హైమద్ భాయ్‌తో పాటు బికేఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

మహాత్ముడి సేవలు చిరస్మరణీయం : నేతిశంకర్ గుప్తా

జగద్గిరిగుట్ట, జనవరి 30 ప్రభాతవార్త

స్వాతంత్ర సముపార్జనలో స్వర్గీయ మహాత్మాగాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని జగద్గిరిగుట్ట ఆర్యవైశ్యసంఘ అధ్యక్షులు పార్థి ప్రకాశ్‌గుప్తా అన్నారు. స్వర్గీయ మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయ కమిటీచైర్మెన్ నేతిశంకర్‌గుప్తా బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట ఆర్యవైశ్యసంఘంలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కమిటీ అధ్యక్షులు ఉప్పల రమేశ్‌గుప్తా, కార్యదర్శి గండిస్వామి, గోలి రమేశ్‌గుప్తా, అన్నయ్య గుప్తా, నాగరాజు గుప్తా పాల్గొన్నారు.

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రోటరీ క్లబ్ ఆఫ్ మద్రాస్ ఈస్ట్ ఆధ్వర్యంలో అంగవైకల్యానికి గురైన దివ్యాంగులకు ఎలక్ట్రిక్ తో నడిచే ట్రై సైకిల్స్ ను ముఖ్యఅతిథి పిడబ్ల్యుడి కమిషనర్ శైలజ మువాటి డైరెక్టర్ సురేష్ కుమార్, షఫీ కలసి దివ్యాంగులకు అందజేశారు.

సార్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలి : రాథోడ్ సంతోష్

నిజాంపేట్, జనవరి 30, ప్రభాతవార్త

ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. శుక్రవారం సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుండి చౌరస్తా వరకు మున్సిపల్ కార్మికులతో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం2025, విబి జిరామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసిలో 100 విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలన్నారు. కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ కోడ్లతో కార్మికులు సంఘం పెట్టే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసనలు, సమ్మె చేసే హక్కులపై ఉక్కుపాదం మోపారన్నారు. ఉద్యోగ భద్రత పట్ల యాజమాన్యాలకున్న అన్ని బాధ్యతలను తొలగించారని, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మికవర్గం ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, సమ్మెతోనే పాలకవర్గానికి సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ బాచుపల్లి మండల కోశాధికారి ఎన్.ఎల్లమ్మ, సభ్యులు టి.శీను, కే లక్ష్మి, సిఐటియు నాయకులు ఎస్. బిక్షపతి, ఎన్.పోచమ్మ, ఎస్.పోచమ్మ, కె.జగన్, శ్రీను, హెచ్.కళ, హనుమంతు, మౌనిక, నర్సింహ, దీపక్ కార్మికులు పాల్గొన్నారు.

రామాయణాన్ని కళ్లకుకట్టిన రామ్‌లీల108 నృత్యనీరాజనం

రవీంద్రభారతి, జనవరి 30 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, పంచమవేద నాట్యనిలయం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ప్రముఖ నాట్యగురు ఆర్.కనకదుర్గ పర్యవేక్షణలో రామ్‌లీల 108 రమణీయ నృత్యనీరాజనం విచ్చేసిన అశేష ప్రేక్షకులకు రామాయణాన్ని కళ్లకుకట్టి ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసిందని ప్రఖ్యాత నాట్యగురువు యక్షగాన కంఠీరవ డా. పసుమర్తి శేషుబాబు అన్నారు. ఈ సందర్భంగా 350మంది చిన్నారులు, యువ నృత్యకళాకారులు 108 త్యాగరాజ, పురందరదాసు, అన్నమయ్య వాగ్గేయకారుల శ్రీరామ కీర్తనలు నవరసభరితమైన నృత్యవిన్యాసాలతో శ్రీరాముడి వైభవాన్ని కళ్లముందుంచి ప్రతిష్టాత్మక 5 ప్రపంచ రికార్డులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన డా. పసుమర్తి శేషుబాబు, తాడేపల్లి సుబ్బలక్ష్మి, లంక లక్ష్మీనారాయణ, సాధన నరసింహాచారి, సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్, నాట్యగురు ఆర్.కనకదుర్గ తదితరులతో కలిసి నృత్యనీరాజనంలో ప్రదర్శనలిచ్చిన చిన్నారి కళాకారులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతిష్టాత్మక 5 ప్రపంచ రికార్డులు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా; జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్; జై ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్; గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్; డైమండల్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు డా. బింగి నరేందర్‌గౌడ్, డా. జి. సుభాషిణి, రమ్య, మాలతీనాయుడు, ఎస్.అరుణ్ కుమార్ ప్రదర్శనను ఆసాంతం తిలకించి తమతమ రికార్డ్స్‌లో నమోదుచేసి సదరు సర్టిఫికెట్లను ముఖ్యఅతిథుల చేతులమీదుగా నిర్వాహకురాలు, నాట్యగురు ఆర్.కనకదుర్గకు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రాల్‌లీల 108 రమణీయ నృత్యనీరాజనంలో ఒక దృశ్యం

ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

సైఫాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: 17 సంవత్సరాల క్రితం ఘట్‌కేసర్‌లో ప్రారంభించిన రైల్వే వంతెనలో మిగిలిన పనులను వెంటనే చేపట్టి, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని ఘట్‌కేసర్ ఐక్య కార్యాచరణ కమిటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.లేని పక్షంలో మరో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని కమిటీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ అధ్యక్షుడు మార్గం లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు పల్లె విజయ్, ప్రధాన కార్యదర్శి ఎ.కమలాకర్ మాట్లాడుతూ 17 ఏళ్ళక్రితం ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఆనాటి సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారని, ఆనాటి నేటి వరకు ప్రభుత్వాలు మారినా బ్రిడ్జి పూర్తికాలేదని, బాధితులకు నష్టపరిహారం రాలేదని ఆరోపించారు. బ్రిడ్జి పూర్తి నిర్మాణం కోసం ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల చుట్టు తిరిగినా పని జరగలేదని, ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి : పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 30, ప్రభాతవార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు పాటుపడుతున్నామని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. శుక్రవారం ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్ల పరిధిలోని సుమారు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను డివిజన్ కార్పొరేటర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులు, కార్పొరేటర్ల సూచనల ఆధారంగా అత్యవసర ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, డ్రైనేజీతో పాటు స్వచ్ఛమైన తాగునీటి పైప్‌లైన్‌ల నిర్మాణం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తామని గాంధీ పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని, పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి, జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

శాలిబండ డివిజన్‌లో పర్యటించిన జోన్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి

శాలిబండ డివిజన్‌లో పర్యటిస్తున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి

చార్మినార్,జనవరి 30 ప్రభాతవార్త : బహదూర్‌పుర నియోజకవర్గం,శాలిబండ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో శుక్రవారం జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి పర్యటించారు.శాలిబండ డివిజన్ పరిధిలోని రెడ్డి సంఘం బస్తీ,పాత ఏసిపి కార్యాలయం ప్రాంతాలను ఆయన సందర్శించారు.పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం బిజెపి కో కన్వీనర్ ఉయిడ్ కిరణ్ రెడ్డి జోనల్ కమిషనర్ జయంతిని కోరారు.పూల్‌బాగ్‌లో ఉన్న గ్రౌండ్‌ను ఆధునీకరించాలని వాకర్స్ విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ పూల్‌బాగ్ గ్రౌండ్ ఆధునీకరణకు ప్రతిపాదనలు తయారు చేయాలని,అదే విధంగా స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఫలక్‌నుమా డిఎంసి అరుణ కుమారి,సీనియర్ బిజెపి నాయకులు కౌడీ మహేందర్,బహదూర్‌పుర నియోజకవర్గం బిజెపి కో కన్వీనర్ ఉదయ్ కిరణ్ రెడ్డి,ఈఈ,డిఈ,శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

మోతె కృష్ణారెడ్డి అంత్యక్రియలు పూర్తి

పాడే మోస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు

మలక్ పేట, జనవరి 30, ప్రభాతవార్త:

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య తండ్రి మోతె కృష్ణారెడ్డి(86) అంత్యక్రియలు శుక్రవారం అంబర్ పేట శ్మశాన వాటికలో నిర్వహించారు. హైదర్ గూడ అపోలో ఆసుపత్రి నుంచి కృష్ణా రెడ్డి భౌతిక కాయాన్ని మలక్ పేట పల్టాన్ లో ని నివాసానికి ఉదయం తీసుకొచ్చారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎనుముల తిరుపతి రెడ్డి , బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరాజు, జిల్లా మాజీ అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, నాయకులు బి. నర్సింహ , నవీన్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఉదయం 11 గంటలకు మలక్ పేట నుంచి అంతిమ యాత్ర బయలుదేరి అంబర్ పేట శ్మశాన వాటిక కు తరలించారు. కుమారుడు శ్రీనివాసరెడ్డి దహన సంస్కారాలు నిర్వహించారు.

బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి 25సంవత్సరాల శిక్ష

బేగంపేట జనవరి 30,ప్రభాతవార్త

బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితునికి 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.ఈ ఘటనకు సంబంధించి ఇన్స్పెక్టర్ సైదులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన మహమ్మద్ హబీబ్ (53) 2023లో బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలో బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు.బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఇన్స్పెక్టర్ చిర రామయ్య,డిఐ డెబోరాలు కేసు దర్యాప్తు చేసి సరైన ఆధారాలను న్యాయస్థానంలో సమర్పించారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రామకృష్ణ,రామిరెడ్డి,రమాదేవి ప్రతాప్‌రెడ్డిలు కోర్టులో బలమైన వాదనలు వినిపించారు.కేసు పూర్వాపరాలు పరిశీలించిన పిదప 12వ అదనపు సెషన్స్ అనితతుది తీర్పు వెలువరించారు.నిందితుడు మహమ్మద్ హబీబ్‌కు 25సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ10వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.అలాగే బాధిత బాలికకు రూ 2లక్షల పరిహారం కూడా చెల్లించాలని ఆదేశించారు.

మరో కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు.

బేగంపేట రసూల్‌పురా ప్రాంతానికి చెందిన అతి సుధాకర్ (40)బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నాంపల్లిలోని ప్రత్యేక న్యాయస్థానం జడ్జి ఉదయ భాస్కరరావు తుది తీర్పు వెలువరించారు.నిందితుడికి ఐదేళ్లు కఠిన కారాగారశిక్షతో పాటు బాధితురాలి కుటుంబానికి తక్షణమే రూ 2లక్షలు చెల్లించాలంటూ న్యాయమూర్తి ఆదేశించారు.సకాలంలో సరైన ఆధారాలతో న్యాయస్థానంలో నిందితులకు శిక్షలు పడేలా విచారణ చేసిన పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,జనవరి 30 ప్రభాతవార్త:

ప్రజలంతా సుఖసంతోషాలతో అయురారో గ్యాలతో అష్టైశ్వ ర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ పేర్కొన్నారు. శుక్రవారం మేడారంలోని సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులతో కలిసి గిరిజన సాంప్రదాయాలకు అనుగుణంగా అర్చకులు పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేశారు.

మేడారంలో సమ్మక్క,సారలమ్మను దర్శించుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

ఆంధ్రా ప్రాంతానికి జల దోపిడి కుట్రకు ఢిల్లీలో కేంద్ర జల సంఘ సమావేశం

సైఫాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: ఎపి సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రాంతానికి జల దోపిడి కుట్రకు మార్గాన్ని సుగమనం చేయడానికే నేడు ఢిల్లీలో జరిగిన ఏజెండా లైన్ జల సంఘ సమావేశమని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయడానికి ఇచ్చిన అపార ఆంధ్ర నిధులు, మాజీ సిఎం కెసిఆర్‌ను కేసుల నుంచి రక్షించే రాజీ ఫార్ములా కారణంగా ఈ కుట్రను నేరవెర్చుకుంటున్నారని ఆయన చెప్పారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిసి నేత జనార్ధన్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ నీటి దోపిడి అంశంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి సిఎం నీలం సంజీవరెడ్డి హాయంలో రద్దయిన గోదావరి మల్టిపర్పస్ ప్రాజెక్టు, అప్పర్ క్రిష్ణా ప్రాజెక్టుల తరువాత ఇది మరో జలదోపిడి కుట్రని ధ్వజమెత్తారు. ఈ కుట్ర నుంచి బయటపడటానికే రేవంత్‌రెడ్డి హార్వర్డ్ పర్యటనను ఎంచుకున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాంపింగ్ కేసు నుంచి బయటపడటానికే మాజీ ఎంపి సంతోష్‌ను ఇరికించి అసలు బాస్, పెద్దాయనను తప్పించే రాజీ ఫార్ములా అమలులోకి వచ్చిందని, అందుకే జలదోపిడికి అధికార ముద్రవేసే నేటి ఈ సమావేశం రాష్ట్రంలో చర్చాంశ కాలేదన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా జరిగే కేంద్ర జల సంఘ సమావేశానికి హాజరుకారాదనే తెలంగాణ కండిషన్ ఏమైందని ఆయన ప్రశ్నించారు. నేడు జరిగిన సమావేశంలో రహస్యంగా పోలవరం-నల్లమల సాగర్-బనకచర్ల తదితర ఆంధ్ర దోపిడికి క్లియరెన్స్ పథకాలపై చర్చ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదన్నారు. గతంలో చంద్రబాబు, కే ంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా బేటిలోనే ఈ కుట్రకు శ్రీకారం చుట్టబడిందని ఆరోపించారు. దీనిపైన బిజెపి కూడా ఏలాంటి స్పందన లేకుండా సామరస్య పరిష్కారం తమకు అంగీకారమేనని ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

జలమండలి తీరుకు నిరసనగా ఆల్‌పార్టీస్ నేతలు ఆందోళన

- ఐదేళ్ల నీటి బిల్లులు పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్

నార్సింగి, జనవరి 30 ప్రభాతవార్త : జల మండలి అధికారుల తీరుకు నిరసనగా మణికొండ మర్రిచెట్టు సర్కిల్ వద్ద ఆల్‌పార్టీస్ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు నరేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, సిద్దప్ప, సీతారాం ధూళిపాళ, ఉపేంద్రనాథ్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ జల మండలి అధికారులు ఏకపక్షంగా, ఎలాంటి సాంకేతిక పద్ధతిని పాటించకుండా ఐదేళ్ల నీటి బిల్లులు ఒకేసారి కట్టాలని ప్రజలపై ఒత్తిడి తేవడం దారుణమని పేర్కొన్నారు. ఏ నెల బిల్లు ఆ నెల కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఐదేళ్లు బిల్లు ఒకేసారి కట్టాలని ఇళ్లకు బిల్లులు పంపడం ఏమిటని ప్రశ్నించారు. చాలా మంది రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నీటి బిల్లులు కట్టవద్దని, ఇంటింటికి నల్లాల ద్వారా ఉచిత నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పిందని, ఇప్పుడు ఒకేసారి ఐదేళ్ల బిల్లులు కట్టాలని దబాయించడం ఏమిటని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం వచ్చినా, ఏ అధికారి వచ్చినా ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలని, ఇలా ఇబ్బందులు పెట్టే చర్యలకు దిగడం అన్యాయమని, వెంటనే ఐదేళ్ల నీటి బిల్లులు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అనేకమార్లు జల మండలి అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించామని, అయినా వారు కరుణించడం లేదని పేర్కొన్నారు. ఇప్పుడు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నామని, అధికారుల్లో మార్పు రాకపోతే మా ప్రాంత ప్రజలకు మేలు చేయాలని కోరుతూ జిల్లా మంత్రులను, జిల్లా కలెక్టర్‌ను, జల మండలి ఎండిని కలుస్తామని తెలిపారు. త్వరలో గ్రేటర్ ఎన్నికలు రాబోతున్నాయని, ఈ విషయంలో ప్రజలకు మేలు చేయకపోతే ప్రజలు తమ ఓట్లతో సరైన తీర్పును ఇస్తారని స్పష్టం చేశారు. ఆందోళనలో పాల్గొన్న నాయకులు ప్రజల ఇబ్బందులు, అధికారుల, పాలకుల నిర్లక్ష్యంను తెలిపే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌స్వామి, రవికాంత్‌రెడ్డి, ధన్‌రాజ్, నరేందర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ సర్కిల్ వద్ద ఆందోళన చేస్తున్న ఆల్‌పార్టీస్ నాయకులు, ప్రజల దృశ్యం

ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో ఎంఎన్ఆర్ఈజీపి సంగ్రామ్ యాత్ర

బేగంపేట జనవరి 30,ప్రభాతవార్త : బేగంపేట డివిజన్ పరిధిలోని ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో శుక్రవారం ఎం ఎన్ ఆర్ ఈ జీ బచావో సంగ్రామ్ యాత్రను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం ఎన్ ఆర్ ఈ జీ ఏ పథకం ప్రాధాన్యతను వివరిస్తూ స్థానికులకు కరపత్రాలు పంపిణీ చేసారు.పేదలకు ఉపాధి భద్రత కల్పించే ఎం ఎన్ ఆర్ ఈ జీ ఏ పథకాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ యాత్ర ఉద్దేశ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశాల్‌సుధాం,షేక్ గౌస్,నసీరుద్దీన్ (అడ్డా),మునీర్‌ఖాన్, హనీఫ్‌ఖాన్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాగన్నగూడలో మహారుద్ర సహస్ర చండి యాగం

పాల్గొన్న మల్ రెడ్డి రామ్ రెడ్డి

తుర్కయంజాల్ జనవరి 30,ప్రభాతవార్త

తుర్కయంజాల్ ఆదిభట్ల సర్కిల్, తొర్రూర్ డివిజన్ పరిధిలోని రాగన్నగూడలో శ్రీ రేణుకా రాజ రాజేశ్వరి పీఠం వెల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాహా రుద్ర సహితీ సహస్ర చండీ మహా యాగం ఘనంగా కొనసాగుతోంది. శుక్రవారం మహా యాగంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డి పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అనంరతం వారు మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యాగ నిర్వహణకు సహకరిస్తున్న పీఠాధిపతులు, పండితులు, భక్తులను అభినందించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు కొత్త కూర్మ శివకుమార్, కోసికే ఐలయ్య, కొంతం వెంకట్ రెడ్డి (జానీ) ఎలిమినేటి నరసింహారెడ్డి, సామ భీమిరెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, రఘు, సీనయ్య పండితులు, భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

దేవాలయ అభివృద్ధికి కృషి : చైర్మన్ బాబు శ్రీనివాస్

దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దేవాలయ చైర్మన్ బాబు శ్రీనివాస్, చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట, జనవరి 30, ప్రభాతవార్త:

శ్రీ పోచమ్మ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని దేవాలయం కమిటీ చైర్మన్ బాబు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ లు పేర్కొన్నారు. మలక్ పేట లోని శ్రీ పోచమ్మ దేవాలయంలో చైర్మన్ బాబు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చౌకి రవికుమార్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయంలో ప్రతి నెల చివరి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, శివకుమార్ గౌడ్, సునీత పాటికొండ, శ్యామ్ బుర్ర, బాలరాజ్, డాక్టర్ లక్ష్మణ్, కోటేష్ పాల్గొన్నారు.

వినాయక్‌నగర్‌లో రోడ్డు పనులు ప్రారంభం

నేరేడ్ మెట్, జనవరి 30,ప్రభాతవార్త : వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ మెయిన్ రోడ్‌లో నూతన రోడ్డు అభివృద్ధి పనులకు శుక్రవారం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. గౌరీశంకర్ అపార్ట్‌మెంట్ నుంచి లిటిల్ ఫ్లోర్స్ హై స్కూల్ వరకు రూ.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఈ రోడ్డు అభివృద్ధితో నేరెడ్మెట్ నుంచి వాయుపురి వైపు వెళ్లే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గి ప్రయాణం మరింత సులభమవుతుందని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్ యాదవ్, విజయ లక్ష్మి, జయమ్మ, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు. ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం కృషి చేస్తామని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు.

వేగవంతంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బలాల

బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల చిత్రంలో సైఫుద్దీన్ షఫీ తదితరులు

మలక్ పేట, జనవరి 30, ప్రభాతవార్త

మలక్ పేట్ నియోజకవర్గంలో వేగవంతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు మలక్ పేట్ నియోజకవర్గా ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఓల్డ్ మలక్ పేటలో కొనసాగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే బలాల పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ మలక్ పేట నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు హస్మత్ అలీ, వేణుగోపాల్, ఓల్డ్ మలక్ డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు సైఫుద్దిన్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్‌లో రూ.23.50లక్షలతో రోడ్ల నిర్మాణం ప్రారంభం



రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ ఎల్‌సిహెచ్ కాలనీలో రూ.15లక్షల వ్యయంతో చేపడుతున్న అంతర్గత బిటి రోడ్లకు, శంకేశ్వర్ బజార్‌లోని బిజెపి క్వార్టర్స్‌లో రూ.8.50లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్లకు కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నిర్ధేశిత నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో స్థానికులు సూర్యప్రసాద్, చిలుకూరి రాంరెడ్డి, చంద్రయ్య, కిరణ్ కుమార్, నర్సింహ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి గాంధీ పార్కులో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ లో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ నివాళులర్పిస్తున్న దృశ్యం



మానవసేవే మాధవసేవ గ్రూప్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి ఇందిరా నెహ్రూ నగర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు తదితరులు



బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్లోని విజయపురి ఫేస్ 1 కాలనీ లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న అరవింద్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి,కాలనీ మాజీ అధ్యక్షులు అజ్మల్ బేగ్, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, బిఆర్ఎస్ పార్టి నాయకులు

జాతిపిత గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి

చైతన్యపురి వికాస్ నగర్‌కాలనీలో గాంధీ విగ్రహ వద్ద నివాళులర్పిస్తున్న జిన్నారం విట్టల్‌రెడ్డి, ఉప్పల రాజ్యలక్ష్మి

సైదాబాద్‌లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

చంపాపేటలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

ఉప్పల్‌లో జరిగిన గాంధీ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

మహాత్మా గాంధీకి ఘన నివాళి

వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్‌లో ట్రాఫిక్,డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

వనస్థలిపురం. జనవరి.30.ప్రభాతవార్త.

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద పలు టీ హోటళ్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు తదితర కేంద్రలు ఉండడం వల్ల ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు దాదాపు పదివేల మంది అక్కడకు రావడం జరుగుతున్న నేపథ్యంలో అక్కడికి వచ్చేవారు తమ వాహనాలు ఇష్టారీతిన పెట్టడం వల్ల ఉదయం మరియు సాయంత్రం పూట తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఎర్పడడం జరుగుతుంది అని వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ శుక్రవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిశారు.అలాగే షాపింగ్ కాంప్లెక్స్ నందు గతంలో వేసిన డ్రైన్స్ చిన్నగా కావడం వల్ల ప్రతిరోజూ రోడ్డు మీద డ్రైన్స్ నిండి రోడ్డు మీద మురుగునీరు పొంగిపొర్లుతున్నాయి అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి ట్రాఫిక్ విషయంలో స్థానిక ట్రాఫిక్ ఏ.సీ.పీ.నవీన్ రెడ్డి గారికి ఫోన్ చేసి ఒకసారి అట్టి స్థలంలో అధికారులచే వెళ్లి పరిశీలించాలని కోరారు.అలాగే డ్రైన్స్ విషయంలో స్థానిక వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి గారికి ఫోన్ చేసి ఒకసారి అట్టి స్థలంలోకి వెళ్లి తగు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా ట్రాఫిక్ సమస్య మరియు డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కారిక్రమములో రా అసోసియేషన్ అధ్యక్షులు సంజీవ్ రావు ,జనరల్ సెక్రటరీ విట్ట దుర్రయ్య , కోశాధికారి నయీమ్ మరియు జక్కిడి ప్రభాకర్ రెడ్డి , గివెర్డన్, లక్ష్మణ్, సునీల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారులు

లింక్ రోడ్డు అమోదంపై కాంగ్రెస్ పార్టీ నేతల సంబరాలు

రామంతాపూర్, జనవరి 30 ప్రభాతవార్త : రామంతాపూర్‌లో రూ.160 కోట్లతో లింక్ రోడ్డు నిర్మాణానికి స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రామంతాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలు సంబరాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అంబర్ పేట ఆలీ కేఫ్ ఉప్పల్ నల్ల చెరువు వరకు లింక్ రోడ్ నిర్మాణ పనులకు ఆమోదంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అంబర్ పేట, పటేల్ నగర్, రామంతాపూర్, ఉప్పల్ భగాయత్, డి మార్ట్, మెట్రో మీదుగా వరంగల్ జాతీయ రహదారికి కలుపుతూ రోడ్డు నిర్మిస్తారని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఈ ప్రాంతంలో పర్యటిస్తారని తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని, భారీగా నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.తౌఫిక్, డివిజన్ అధ్యక్షులు రఫిక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, జలీల్ పాషా, కాలనీ సంఘాల అధ్యక్షులు సత్తిరెడ్డి, కె..స్వామి, మొగిలి లింగం, పెద్దిరాజు సందీప్ కుమార్, టి.నర్సింగరావు, రామకృష్ణారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కిషోర్, కురుమ సంఘం గోటికే సత్తయ్య, ఆలయ కమిటి సభ్యులు మల్లయ్య, రఘు, కాంగ్రెస్ పార్టీ నేతలు బాలయ్య, సంధ్య రాణి, రాజి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పూస సత్తయ్య, భాస్కర్, అలీమ్, సుధాకర్, డేవిడ్, సంతు, బుల్లెట్ అశోక్, అంబికా, గాయత్రి, శోభ, గీత, బెజ్జం శోభా, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, ఎం.డి.రఫీక్ తదితరులు

బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధిస్తాం : డిసి సరస్వతి

సరూర్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని డిప్యూటీ కమీషనర్ పి.సరస్వతి హెచ్చరించారు. జిహెచ్ఎంసి కమీషనర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని డివిజన్లలో రోడ్లలో ఇబ్బందికరంగా ఉన్న చెట్ల కొమ్మలను, పార్కుల వద్ద పిచ్చి మొక్కలు, చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా డిసి సరస్వతి డివిజన్లలో పర్యటించి పరిశీలించారు. అయితే డివిజన్ 62లోని బాలాపూర్ ఏరియాలో గణేష్ చౌక్ వద్ద రోడ్డు పక్కన చెత్త వేస్తున్న ప్రైవేటు వాహనాన్ని గమనించిన అధికారులు, సానిటేషన్ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ మేరకు డిసి ఆదేశాల మేరకు చెత్త వేసిన వ్యక్తికి రూ.5 వేల జరిమానా విధించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ బడంగ్‌పేట్ సర్కిల్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చెత్తను రోడ్లపై కాకుండా ఇంటి వచ్చే స్వచ్ఛ ఆటోల వారికి అందజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ అభినయ్‌కుమార్, ఎఇ గంగా ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వంకాయల యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహ, పర్యావరణ ఇంజనీర్ రాము, సానిటేషన్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలాపూర్ గణేష్ చౌక్ సమీపంలో చెత్త వేస్తున్న ప్రైవేటు వాహనాన్ని అడ్డుకొని సదరు వ్యక్తికి రూ.5 వేల జరిమానా విధిస్తున్న బడంగ్‌పేట్ సర్కిల్ అధికారులు, సిబ్బంది

శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం యాగంలో పారిజాత పూజలు

మహా రుద్రసహిత సహస్రచండీ మహాయాగంలో మొక్కుతున్న బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలోని తుర్కయాంజాల్ డివిజన్ రాగన్నగూడ సబ్ స్టేషన్ వద్ద శ్రీ రేణుకా రాజ రాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా రుద్ర సహిత సహస్ర చండీ మహాయాగానికి మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామానికి చెందిన బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు యాగానికి వెళ్ళిన ఆమె అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఫిబ్రవరి 12న కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె: దాసరి బాబు

సరూర్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త:

కార్మికుల డిమాండ్ల సాధన కోసం జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 12న తలపెట్టిన ఒక రోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా సిఐటియు నాయకుడు దాసరి బాబు కోరారు. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్ల సాధన కోసం సమ్మె జరుగుతుందని ఆయన వెల్లడించారు. కాగా మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతియుతంగా జరిగే సమ్మెకు సహకరించాలని కోరుతూ దాసరి బాబు శుక్రవారం మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్‌కు సమ్మెకు సంబంధించిన నోటీసు ప్రతిని అందజేసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ యాదవ్, మల్లికార్జున్, రంజిత్, భీమేష్ తదతరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేసి సహకరించాలని కోరుతున్న దాసరి బాబు తదితరులు

డివిజన్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేశా

సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్

హయత్ నగర్, జనవరి 29 ప్రభాతవార్త :

ఐదేళ్ల కాలంగా డివిజన్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేశానని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. డివిజన్‌లోని సరోజినీ ఎన్ క్లేవ్ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్‌లోని కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులను కల్పిస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు కృషి చేశానన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, అవసరమైన తక్షణ చర్యలు తీసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. బంజారా కాలనీలో సీ సీ రోడ్ల నిర్మాణానికి 65 లక్షల రూపాయలు మంజూరు కాగానే రోడ్లు వేసే ప్రాంతాలను ఆయన అధికారులతో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు పురుషోత్తం రెడ్డి, శ్యామ్ ప్రసాద్, ప్రవీణ్, రవీందర్, వెంకటేష్, జాకీర్, రామారావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : బద్దం

కాలనీలో పర్యటిస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, జనవరి 30 ప్రభాతవార్త:

కాలనీలలోని సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మార్నింగ్‌వాక్‌లో పటేల్ నగర్ కాలనీలో శుక్రవారం కార్పొరేటర్ పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా స్థానిక కాలనీవాసులు వాళ్ళు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటేల్‌నగర్‌కాలనీ వాసులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి ఐఎన్‌టియుసి నిరంతర పోరాటం

ఎన్‌టియుసి జండావిష్కరణ చేస్తున్న రామకృష్ణారెడ్డి, శ్రవణ్ కుమార్ గుప్తాలు

సైదాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: ఎల్‌బినగర్‌లోని మెట్రో స్టేషన్ సమీపంలో శుక్రవారంనఎన్‌టియుసి జండావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షుడు బిజ్జుల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్తాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ఐఎన్‌టియుసి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్‌గౌడ్, కార్యదర్శులు జానయ్య, కనకయ్య, అశోక్‌చారి, మెట్రో స్టాండ్ అధ్యక్షుడు ఏలేందర్, సురేందర్, రమేష్ కుమార్, యాదయ్య పాల్గొన్నారు.

దోమల వ్యాప్తితో ఇబ్బందులు : కోట్ల లడ్డు పటేల్

సైదాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: సైదాబాద్‌లోని దోబీ ఘాట్‌లో ఉన్న ఎర్రగుంట చెరువు పరిసర ప్రాంతాల్లో దోమల సమస్య విపరీతంగా పెరిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని హైద్రాబాద్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోట్ల లడ్డు పటేల్ శుక్రవారం జిహెచ్ఎంసి డిసికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట చెరువులోని మురుగునీటి వల్ల స్థానికంగా దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది పరిసర కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నందున తగిన చర్యలు చేపట్టాలని డిసికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.

నిందితుడికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

రూ.1000 జరిమాన : ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి

పోలీసుల అదుపులో నిందితుడు

మలక్ పేట, జనవరి 30, ప్రభాతవార్త:

మధ్యం మత్తులో హత్య యత్నానికి పాల్పడిన ఓ నిందితుడికి అదనపు సెషన్స్ కోర్టు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ .1000 జరిమానను విధించడం జరిగిందని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ కాసాని బ్రహ్మ మురారి పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి వివరించారు. 2019 మే 10వ తేదీ రాత్రి మలక్ పేట ఇంపీరియల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గతంలో పనిచేసిన బంగారప్ప మద్యం సేవించి లేబర్ రెస్ట్ రూమ్ లో ప్రవేశించడానికి ప్రయత్నించగా ఫంక్షన్ హాల్ లో విధులు నిర్వహిస్తున్న చెన్నయ్య ప్రశ్నించడంతో నిందితుడు బంగారప్ప కాగితాలు కత్తిరించే పేపర్ కట్టర్ బ్లేడ్ తీసి చెన్నయ్య గొంతు కోసేందుకూ ప్రయత్నించడంతో చెన్నయ్య తప్పించుకున్నప్పటికీ అతని ఎడమ చెంపపై గాయమై రక్తస్రావం అవడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి బాదితుడీ ఫిర్యాదు మేరకు చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కేసును విచారించిన 11వ అదనపు సెషన్స్ జడ్జి షీతల్ డి.బి నిందితుడికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ 1000 జరిమానా విధించడం జరిగిందని ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి వివరించారు. జరిమానా చెల్లించకపోతే ఒక నెల సాధారణ కారగార శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు.

సమ్మక్క ఆలయాన్ని దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత

మేడారం సమ్మక్క ఆలయాన్ని దర్శించుకున్న చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత దంపతులు

ఉప్పల్, జనవరి 30 ప్రభాతవార్త : మేడారం సమ్మక్క సారలమ్మ దీవేనలు చిలుకానగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి శుక్రవారం మేడారం సమ్మక్క ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్ర